సకుటుంబ ఆహ్లాద వీచిక సమాచార దీపిక

# విశాలాక్షి

మాసపత్రిక

డిసెంబర్, 2012
వెల : రూ. 15/-



## వెండి తెరపై వెన్నెల సంతకం

సకుటుంబ ఆహ్లాద వీచిక, సమాచార దీపిక

# చినుకు
మాసపత్రిక

సంచిక - 8 సంచిక - 9

93



సంపాదకులు
**నండూరి రాజగోపాల్**
సెల్ : 98481 32208



**డిసెంబర్, 2012**

**పేజీలు : 72 + 4**

అసోసియేట్ ఎడిటర్
**జనార్దన్ లంకె**
సెల్ : 98485 36113

ఫీచర్స్ ఎడిటర్
**సింగంపల్లి అశోక్ కుమార్**
సెల్ : 98485 04649

పబ్లికేషన్ కన్సల్టెంట్
**కె. రఘురామరాజు, హైదరాబాద్**
సెల్ : 98493 50555

లేఅవుట్ & డిటిపి
**శైలేష్ బాలాంత్రపు & పార్థివ శంకర్**

మార్కెటింగ్ & అడ్వర్టైజింగ్
**జి. శ్రీనివాసరావు**, సెల్ : 97050 77377

| | | |
|---|---|---|
| సంవత్సర చందా | : ₹. | 160/- |
| 3 సంవత్సరాలకు | : ₹. | 450/- |
| 5 సంవత్సరాలకు | : ₹. | 700/- |
| జీవిత చందా | : ₹. | 3000/- |

U.S.A.- 30 $

చందాలు ఎం.ఓ.
(డి.డి లేదా చెక్కులకు రు.20/-లు అదనంగా) రూపంలో
"చినుకు మాసపత్రిక, విజయవాడ"
పేర ఈ క్రింది చిరునామాకు పంపవలెను.

చినుకు మాసపత్రిక
దత్తాస్ నయాబజార్, రాజ్ యువరాజ్ థియేటర్స్ ఎదురుగా
గాంధీనగర్, విజయవాడ - 3. Ph : 0866-6640595
E-mail : editor_chinuku@yahoo.com
editor.chinuku@gmail.com


## అక్షర చినుకులు

**శీర్షికలు**


| | | |
|---|---|---|
| 1. | ఆర్.జి. | 12 |
| 2. | సుధామ | 28 |
| 3. | సింగంపల్లి అశోక్‌కుమార్ | 36 |
| 4. | కె. ఎన్. మల్లీశ్వరి | 38 |
| 5. | మాకినీడి సూర్యభాస్కర్ | 50 |
| 6. | డా॥ కె. బి. లక్ష్మి | 63 |
| 7. | ప్రియతమ్ | 72 |


**కథలు**


| | | |
|---|---|---|
| 1. | రామా చంద్రమౌళి | 8 |
| 2. | డా॥ టి. నళిని | 33 |
| 3. | సువర్ణముఖి | 42 |
| 4. | శేషేంద్ర | 67 |


**కవయిత్రులు**


| | | |
|---|---|---|
| 1. | జి. లక్ష్మి | 21 |
| 2. | మందరపు హైమవతి | 21 |


**సమీక్షలు**


| | | |
|---|---|---|
| 1. | పేరి రవికుమార్ | 26 |
| 2. | డా॥ బి. హేమలత | 48 |
| 3. | కాటూరు రవీంద్ర త్రివిక్రమ్ | 70 |


**వ్యాసాలు**


| | | |
|---|---|---|
| 1. | కె..ఎమ్వీ. | 15 |
| 2. | డా॥ కె. రామమోహనరాయ్ | 18 |
| 3. | అమ్మిన శ్రీనివాసరాజు | 22 |
| 4. | చెరుకూరి సత్యనారాయణ | 30 |
| 5. | పి. సత్యప్రకాశరావు | 44 |
| 6. | వెలమల సిమ్మన్న | 61 |


**సీరియల్స్**


| | | |
|---|---|---|
| 1. | ఎ. సీతారత్నం | 24 |
| 2. | తల్లావజ్ఝల పతంజలి శాస్త్రి | 59 |


**విశేష సంగతులు**


| | | |
|---|---|---|
| 1. | వాడ్రేవు వీరలక్ష్మీదేవి | 56 |


**కవర్ డిజైన్**

శైలేష్ బాలాంత్రపు


All Legal Matters
Subject to Vijayawada Jurisdiction only





- శ్రీవత్సస

శీతాకాలం చలితోబాటు, 'దీక్ష'లను కూడా తీసుకువస్తుంది. అయ్యప్పదీక్షలు, శివదీక్షలు, భవానిదీక్షలు, సాయిబాబా దీక్షలు... మండలం రోజులు జనం ఈ దీక్షలతో సేదదీరుతూ, ఆయా దేవుళ్ళను, దేవతలను కొలుస్తూవుంటారు. 'దీక్ష' వున్నతమైన కార్యక్రమం. మనసా, వాచా, కర్మణా మనిషి తన అంతరంగాన్ని శుద్ధి చేసుకుని, ఎటువంటి మలినాన్ని చేరదీయకుండా, చేరనీయకుండా పవిత్రంగా వుండడానికి 'దీక్ష'లు అవకాశం కల్పిస్తాయి.

మితిమీరిన చెడు అలవాటులు, ప్రణాళిక లేని కార్యక్రమాలు, వేళ పట్టని భోజనాలు, వేళ తట్టని అవాంఛనీయాలు పోగొట్టుకోవడం కోసం చాలామంది ఇలా ఒక మండలంపాటు శుద్ధిగా, శుచిగా దైవ సాన్నిధ్యంలో గడపడానికి, తమకి తాము నిర్మించుకున్న నిబంధనే 'దీక్ష'. 'దీక్ష'లో భగవంతుడికి భయపడో, తోటివాళ్ళకి భయపడో పవిత్రంగా వుండడానికి నానా తంటాలు పడ్డా, దీక్ష అవగానే మళ్ళీ మామూలుగా మృగాలుగా మారుతున్న వ్యక్తులే ఎన్ని దీక్షలు తీసుకున్నా కూడా పుణ్యం దక్కని పాపులు.

నిజానికి పుణ్యమంటే, మనం లేని లోటును జనం ప్రతిరోజు గుర్తించడం, మనకోసం ప్రతి ఒక్క మనస్సు కన్నీటితో తడవడం, ప్రతిసారీ ఒక మంచిపనిలో మన పేరు తలవడం. ఈ పుణ్యాన్ని సాధించడానికి నిజానికి దీక్షలే అక్కరలేదు. కాస్త శ్రద్ధ, మనసు, కుదురు ఉంటే పవిత్రత మనకూ మనచుట్టూ ఉన్న పరిసరాలకి అంటుకునే ఉంటుంది. అప్పుడు అందరికి అది సుప్రభాతమవుతుంది.

## సందర్భం

సంపాదకీయం



# మనకవసరమే, కానీ ...!

‘చిత్తశుద్ధి లేని శివపూజలేలరా?’ అన్న వేమన మాట గుర్తొస్తోంది. సుమారు మూడున్నర దశాబ్దాల తరువాత తెలుగునేలపై జరుగుతున్న ‘ప్రపంచ తెలుగు మహాసభలు’ ఎలాంటి ప్రభావాన్ని, కదలికని ఈ తెలుగు సమాజంలో తీసుకొస్తాయో ఏవిధమైన అంచనా లేకుండా జరుగుతున్న వ్యవహారంలా కనపడుతోంది. కేవలం నెలలోపు మాత్రమే ఉన్న వ్యవధిలో, ఈ మహాసభల నిర్వహాకులు ఇప్పటికీ ఖచ్చితమైన ప్రణాళిక రూపొందించుకోలేకపోవడమే అనేక అనుమానాలకు దారితీస్తోంది. ఈ మహాసభలని బహిష్కరిస్తామని, మహాసభల ఎదుట ధర్నా చేస్తామని, మహాసభలను జరగనివ్వమని అనేక సంఘాలవాళ్ళు ఎవరికి వారుగా తోచిన ప్రకటనలు, విజ్ఞాపనలు, శ్వేతపత్రాలు విడుదల చేసేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగస్తులందరూ ఈ ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణలో తప్పని సరిగా పాలుపంచుకునే విధంగా ఆర్డర్లు జారీ అయిపోయాయి. అప్పుడే కొంతమంది ఔత్సాహికులు ప్రయాణసన్నద్ధాలు చేసేసుకున్నట్టు వార్తలు.

ఇంతలా అనేకమంది అనేక విధాలుగా స్పందిస్తున్నా, ప్రభుత్వం మాత్రం ప్రపంచ తెలుగు మహాసభల మానిఫెస్టోను కాని, ఆ మూడురోజుల సభాకార్యక్రమాలను కాని ఇంకా విడుదల చెయ్యలేదు. సంస్కృతి, భాష, సాహిత్యం, చరిత్ర, కళలు, క్రీడారంగాలలో తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచ పటం ముందు ఉంచడానికి, మన నేలపై మనం జరుపుకుంటున్న ఇలాంటి వేడుక నిజానికి ఇప్పుడు అత్యవసరం. అసలు మనమంతా ఒకేచోట అన్ని రంగాల ప్రతినిధులతో కలిసి వేడుకను పంచుకోవడమనే గొప్ప అవకాశాన్ని ఇచ్చే ఈ మహాసభలు జరిగితీరవలసిందే. అయితే, ఎవరిని రిప్రజెంట్ చెయ్యాలి, ఎవరిని సత్కరించాలి, ఎవరి కార్యక్రమాలని చేర్చుకోవాలి అన్నవాటిపై చాలా రకాల అనవసర వత్తిళ్ళు ఉన్నట్టు కనపడుతోంది. దాంతో ఏరకమైన ఆఖరి ప్రకటన వచ్చినా, ఏం కొంప ములుగుతుందో అని భయపడుతున్న ప్రభుత్వం, చివరి రెండు రోజులకు ముందు మాత్రమే పత్రికలలో ఆహ్వాన పత్రాన్ని అచ్చు వేస్తారేమో అన్న అనుమానమూ ఉంది.

‘తాంబూలాలు ఇచ్చేశాము తన్నుకు చావండి’ అన్న చందాన జరగబోతున్న ఈ సర్కస్‌కు పెడుతున్న ఖర్చు, పడుతున్న శ్రమ, చేస్తున్న హంగామా, పొందాలనుకుంటున్న గౌరవం అవసరమా? అన్న ప్రశ్నే ఇప్పుడు నిజాయితీగా ఆలోచించే చాలామందిని తొలిచేస్తోంది. ఒక రచయిత్రి తెలుగునేలపై ఇప్పటి పిల్లలకి ‘చందమామ’ అన్న కథల పుస్తకం ఉందని ఎంతమందికి తెలుసు? అని ప్రశ్నిస్తున్న పరిస్థితులలో, సంస్కృతాన్ని ఇంగ్లీషులో రాసి తెలుగును అటకెక్కించి తొంభయ్ శాతం మార్కులతో పాసైన తెలుగు పిల్లలు చదువులకోసం, వుద్యోగాలకోసం ఆంగ్లంలో మునిగితేలాల్సిన అవసరం, వాళ్ళకి మన తెలుగు సమాజపు విశ్వరూపాన్ని, మన భాష చక్కదనాన్ని,

# సంపాదకీయం

మన సంప్రదాయ ఔన్నత్యాన్ని, మన జాతి గౌరవాన్ని, మన చరిత్ర విశిష్టతని ఎలా చెప్పాలి? ఎప్పుడు చెప్పాలి? ఎందుకు చెప్పాలి? అని బుర్రపగలగొట్టుకోనక్కర్లేకుండా, ఈ ప్రపంచ తెలుగు మహాసభలు మనకో  సందర్భాన్ని ఇచ్చాయి.

ఈ సందర్భపు గొప్పదనం ప్రభుత్వం గుర్తించిందా? అన్నది తేలాల్సిన ప్రశ్న. ఇప్పటికి చూస్తే, ఎంతసేపూ మీ మీ గ్రామాలలో మీకు నచ్చిన వారిని సత్కరించండి, విద్యార్థులకు పోటీలు పెట్టండి, ఊరేగింపులు జరపండి, 'మా  తెలుగుతల్లికి' పాడండి అంటూ ఎక్కడికక్కడ జిల్లాకో స్టీరింగ్ కమిటి, అందులో కనపడినవారిని, కనపడనివారిని అధికార సభ్యులుగా, అనధికార సభ్యులుగా నియమించేసి, ఒక తాటికాయ చాంతాడంత లిస్టురాసేసి పంపేస్తున్న ఈ ప్రభుత్వ అమాయకత్వానికి, హడావుడికి, అవివేకానికి జాలేస్తోంది. ప్రపంచ తెలుగు మహాసభలకు సన్నద్ధమవడమంటే సన్మానాలు, పోటీలు, ఊరేగింపులు జరపడమేనా? అనుకుంటేనే ఈ సభలపై నమ్మకం పోతోంది. ఇలాంటి కార్యక్రమాలు పిల్లలలోగాని, ప్రజల్లోగాని ఏరకమైన చైతన్యాన్ని, 'తెలుగు'పట్ల, 'తెలుగు సంస్కృతి' పట్ల, తెలుగువారికి ఎటువంటి చేతనాన్ని కలిగిస్తాయో ఎవరినైనా చెప్పమనండి చూద్దాం? నా చేతికి ఒక కీ దొరికింది కాబట్టి అన్ని తాళాలు పగలకొట్టడమే అన్నట్టు జరుగుతున్న ఈ వ్యవహారంమ్మీద ఆగ్రహమే తప్ప సభల మీద కాదన్న స్పష్టత మనందరం ప్రభుత్వానికి తెలియజేయాల్సిన అవసరం వుంది.

మనకి చాలా గొప్ప సంపద ఉంది. మంచి కళాకారులు, రచయితలు, గాయకులు, జానపద కళారూపాలను ప్రదర్శించే అనుభవజ్ఞులెంతోమంది తమతమ రంగాలలో కృషిచేస్తున్నారు. అవసరం ఉన్నప్పుడు, అవకాశం దొరికినప్పుడు తమ ప్రక్రియలకి సంబంధించిన అవగాహన జనంలో కలిగిస్తున్నారు. చక్కటి అభిరుచి ఉన్న పాఠకులను, ప్రేక్షకులను, శ్రోతలను తయారు చేయడంలో ఈరోజు ఆంధ్రదేశంలో చాలా సంస్థలు, వ్యక్తులు కృషి చేస్తూనే ఉన్నారు. అయితే ఈ కృషి అధికారంలోని ప్రభుత్వాలకి, పెద్దలకి కనపడకుండా అడ్డంగా కొంతమంది నిల్చోవడంవలన, అనేక పైరవీలు రాజ్యమేలి, నిజమైన ప్రదర్శన ప్రజలకి దూరమయి పోవడమే కాకుండా, ప్రజలలో ఇలాంటి కార్యక్రమాలపట్ల ఆసక్తి కూడా తగ్గిపోతోంది. ఇది రోజురోజుకి ప్రమాదకరంగామారి, నిర్లిప్తతకు దారితీసే స్థితి ఎదురవుతోంది.

ఈ ప్రమాదాన్ని ఊహించే, ఇలాంటి ప్రపంచ తెలుగు మహాసభలు లాంటి సందర్భాలు ఎక్కువ రావలసిన అవసరం ఉందని అందరూ కోరుకుంటున్నారు. అయితే, రాక రాక వచ్చిన ఈ అవకాశం సరైన దిశానిర్దేశం లేక నీరుకారిపోవడం చూస్తున్న కొద్దీ, ఈ ప్రభుత్వ విధానాలపై, అధికారుల ఉదాసీనతపై ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది. పనిని ట్రాన్స్‌ఫర్ చేసి చేతులు దులుపుకునే పద్ధతి అయితే మాత్రం తప్పనిసరిగా ఈ సభలు హాస్యాస్పదమే అవుతాయితప్ప ఏ రకంగానూ మనకిగాని, మన జాతికిగాని, మన భాషకిగాని ఉపయోగపడవు.

అలా కాకుండా ఉండాలంటే మాత్రం కాస్త శ్రద్ధపెట్టి మన గురించిన ముఖచిత్రాన్ని ఈ తరానికి చూపెట్టే ప్రయత్నం చేయాలి. ఈ సభల తర్వాత కొంతమందైనా తెలుగుపట్ల, తెలుగు ఖ్యాతిపట్ల, తెలుగు భాష పట్ల మక్కువ పెంచుకుంటే మాత్రం మనం విజయవంతమైనట్లే. నలుగురు కలసి నడిచే ఈ నడక ఉద్యమంలా మారి నడుస్తున్న అందరితో అందరూ కలసి వచ్చే స్ఫూర్తిగా ఈ సభలు వుండాలి. అలా వుండడానికి కావలసిన నేపథ్యాన్ని, వనరులని ప్రభుత్వం ఇస్తుందని ఆశిద్దాం.

సభలు విజయవంతం కావాలని కోరుకుంటూ ...

- నండూరి రాజగోపాల్

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1340**

* * *

Read old issues of Chinuku Magazine @

**http://kinige.com/kbrowse.php?via=author&name=Chinuku+Magazine&id=61**